www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-మామిడికుదురు



యుపి స్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావుకు మొక్కలు అందిస్తున్న సర్పంచ్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని సర్పంచ్ అల్లు విజయలక్ష్మి, సురేష్ బాబు కోరారు గోగనమఠం గ్రామ పంచాయతీలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కూటమి నాయకులకు ఆమె మొక్కలు పంపిణీ చేశారు. ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రజాశక్తి-యంత్రాంగం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతనిధులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అమలాపురం: స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో పయనింప చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని ఆకాంక్షించారు. తొలుతగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. పోలీసు వర్గాల కవాతు గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం స్వేచ్ఛకు సూచికంగా శాంతి కపోతాలను ఎగురవేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. విధి నిర్వహణలో భాగంగా విశిష్ట సేవలు అందించిన జిల్లా అధికారులు 8 మంది ప్రభుత్వ విభాగాల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన సుమారు 245 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా ఎస్పి బి.కృష్ణారావు, జిల్లా జెసి టి.నిషాంతి, ఎంఎల్సి ఐ.వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పి ఖాదర్ బాషా, డిఆర్వి ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట ఆర్డిఒలు జి.కేశవర్ధన్‌రెడ్డి, ఎస్.సుధాసాగర్, జివివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం**: ఆర్డిఒ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్డిఒ సుధాసాగర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన జాతీయ నాయకుల స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పెన్నులు స్వీట్లు పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. డిఎస్పి కార్యాలయం వద్ద పోలీస్ స్టేషన్లో వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంపిపి అంబటి భవాని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.శ్రీరామ చంద్ర మూర్తి, ఇఒపిఆర్డి సెలట్ రాజు, కో ఆప్షన్ సభ్యులు ఎస్కె.అలిష, జెఇ యేసు రత్నం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి పంపన నాగమణి జాతీయ జెండాని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జివి.రావు జాతీయ పతాకం ఎగురవేశారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు , హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్

భీమనపల్లిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

ఆలమూరు శ్రీసిద్ధార్థ స్కూల్లో ఆగస్టు 15 వేడుకలు

కె. సాయిరాం చౌదరి, ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పివిఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సిహెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, స్టూడెంట్స్ పాల్గొన్నారు. ద్రాక్షారామలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు 125 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శన జెడ్పి హై స్కూల్ నుండి మెయిన్ రోడ్ బోస్ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నున్న వారి హైస్కూల్, విద్యార్థులు గ్రామ పెద్దలు, సూర్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ లో ను, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన త్యాగధనుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు అన్నారు. కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి మురళీ మోహన్ వెంకట రమణ, సాయి ప్రసాద్ వాడ్రేవు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** నేటి బాలలు భావి భారత పౌరులుగా ఎదుగుతూ దేశ ప్రగతికి దిక్సూచిగా నిలవాలని పరిషత్ శ్రీసిద్ధార్థ స్కూల్ అధినేత కె.మల్లేశ్వరరావు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్, ఎస్ఐ ఎం.అశోక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్ల వద్ద ఆగస్టు 15 వేడుకలు నిర్వహించారు. సిద్ధార్థ స్కూల్ నందు నిర్వహించినకార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వేసిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఓ రామ్ సుధాకర్, డిటి విజయ రేఖ, ఇఒపిఆర్డి రాజ్ కుమార్ పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సొసైటీ, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.చిన్నారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ఎంపిడిఒ కొండలరావు, ప్రభుత్వ పాఠశాల వద్ద జెడ్పిటిసి సభ్యురాలు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ మూర్తి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ.గజలక్ష్మి, మండల మహిళా కార్యాలయం వద్ద ఎపిఎం దుర్గాప్రసాద్, అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పరదేశి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. **ఆత్రేయపురం:** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఒ ఎస్.వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి పెన్మెత్స బంగార్రాజు, ఎంఇఒ వరప్రసాద రావు, మండల పరిషత్ పరిపాలనాధికారి టివి.సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఆత్రేయపురం గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. **ఊబలంక:** సర్పంచ్ కుసుమ లిల్లీ మంగే విలస పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** కాంతి భారతి స్కూల్ ఆవరణలో కాంతిభారతి విద్యాసంస్థల డైరెక్టర్ సత్యవాణి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కొత్తపేట ఆర్డిఒ

కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

సత్యనారాయణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో శిల్పి వడయార్ రాజ్ కుమార్, జగతా రాంబాబు, జితేంద్ర, కాంతి భారతి విద్యాసంస్థల ఉపాధ్యాయ బందం తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** ఐ.పోలవరంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.విశ్వేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎండిఒ అమీల్ జమ సమక్షంలో ఎం.పి.పి మోర్త రాణి మిరియం జ్యోతి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ జె.భాను ప్రసాద్ జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. పాతఇంజరం గ్రామ పంచాయతీ వద్ద జెడ్.పి హైస్కూల్లో సెక్రటరీ పోతుల సూర్య, హెచ్.ఎం వెంకటాచార్య ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద జాతీయ పతాకావిష్కరణ జరిగింది. పారిశుధ్య కార్మికులు పలివెల ప్రసాద్, వెంకట్రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాంక్ వాచర్ కర్నిడి బుజ్జి బాబు, మార్కేండే య శర్మ లను సత్కరించారు. కార్యక్రమంలో పేరాబత్తుల వెంకటరమణ, జంపన కిరణ్ రాజు, బీర సత్యనారాయణ, మోర్త శ్రీను, సుబ్రహ్మణ్యం, మెల్లం అబ్బులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇన్ ఛార్జ తహశీల్దార్ విఎస్.దివాకర్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కెఎం.జోషి జాతీయ జెండాలను ఎగురవేశారు. **మామిడికుదురు:** నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కుసుమ వనజ కుమారి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. లూటుకుర్రులో నియోజకవర్గ సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాత కాపు డగ్స్ రహిత సమాజ నిర్మాణములో భాగస్వాములు అవుతామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలు నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని స్థానికులతో ప్రమాణ ప్రమాణ చేయించారు. జెడ్పి మాజీ చైర్మన్ నామన రాంబాబు మగటపల్లి లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మొగలి కుదురు హై స్కూల్లో హెచ్ఎం పి. శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రులు కాశిన సుధాకర్, గీత దంపతుల స్మారకార్థం రూ.8 లక్షల వ్యయం తో నిర్మించిన సభావేదికను దాతల కుటుంబ సభ్యులచే ప్రారంభించారు ఈదరాడ సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి పర్యావరణ పరిరక్షణలో భాగముగా మొక్కలు నాటారు. పాశర్లపూడిలో సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి, నాగరాజు గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చి దిద్దడానికి అందరి సహకారం కోరుతూ ప్రమాణం చేయించారు. **ముమ్మిడివరం**: త్యాగమూర్తుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగా భవాని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగం జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ డి.జ్వాలా సాగర్, సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ ఎం మోహన్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఆర్ రాంబాబు, నగర పంచాయతీ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ రెడ్డి హేమ సుందరి, ముమ్మిడివరం జూనియర్ కోర్టు

అమలాపురంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్

ప్రాంగణంలో మేజిస్ట్రేట్ మహమ్మద్ రహంతుల్లా, జాతీయ జెండాలను ఎగురవేశారు. బుద్ధ పార్కు వద్ద నియోజక వర్గ కాంగ్రెస్ పాటు ఇన్ ఛార్జ్ పాలేపు ధర్మారావు జాతీయజెండా ఎగురవేశారు.

కొత్తపేట : వాడపాలెంలోని పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తపేట పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మార్కెట్ యార్డ్ తదితర ప్రాంతాల్లో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం రావులపాలెం అరటి మార్కెట్ వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులకు వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

గంటి పెదపూడిలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఎ గిడ్డి

పి.గన్నవరం: పి.గన్నవరం మండలం గంటి పెదపూడి పాఠశాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ఆత్రేయపురం: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆత్రేయపురం చెందిన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు పేరూరు పుల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాల్లో విద్యను అభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిఎస్.రాజు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం మండలం పాత ఇంజరంలో పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

రామచంద్రపురం ఎంపిడిఒ కార్యాలయంలో ఆగస్టు 15 వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి భవాని

రామచంద్రపురంలోని మోడరన్ కళాశాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గంటి పెదపూడిలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి

కొత్తపేట స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-రాజోలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెవివి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు

సమాజంలో మూఢ నమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు అన్నారు. జన విజ్ఞాన వేదిక అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం మూఢ నమ్మకాల నిరోధక చట్టం సాధన కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్య నారాయణ అధ్యక్షతన జెవివి, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు మీద అవగాహన పాఠశాల స్థాయి నుంచే జరగాలన్నారు. దిష్టి తీయడం అనేది మూఢనమ్మకం ఆచరణలో నిరూపించామన్నారు. మూఢనమ్మకాలు వ్యవస్థను నాశనం చేస్తున్నాయని అన్నారు. ఒక వర్గం స్వప్రయోజనం కోసం వీటిని పోషిస్తున్నారన్నారు. సైన్సు దాని వినియోగం పెరిగే కొద్దీ మూఢనమ్మకాలు కొనసాగుతూనే వున్నాయన్నారు. మూఢ నమ్మకాలు విద్యతోనే సమసిపోతాయి అని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ రమేష్ కోఆర్డినేట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వివేకానంద ప్రసాద్, రిటైర్డ్ నేవీ ఉద్యోగి విజయరావు, పూర్వ రోటరీ గవర్నర్స్ శివ, మురళీ, ఎబివిపి గణేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ' చేయి చేయి కలుపుదాం మూఢ నమ్మకాల నిరోధక చట్టం సాధిద్దాం " అనే పోస్టర్లను ఆవిష్కరించారు.

పలువురికి పురస్కారాల అందజేత

కలెక్టర్, మంత్రి నుంచి ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న కొత్తపేట ఆర్డిఒ జివివి. సత్యనారాయణ

ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న రామచంద్రపురం ఆర్డిఒ సుధాసాగర్

ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కారెం రవితేజ



ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న రాజోలుకు చెందిన సామాజిక వేత్త లతేంద్ర వర్మ

ప్రజాశక్తి-యంత్రాంగం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి, వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా గురువారం ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అందజేశారు.

కొత్తపేట: మంత్రి వాసంశెట్టి సుభాష్, గౌరవ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా కొత్తపేట ఆర్డిఒ జివివి. సత్యనారాయణ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. కొత్తపేట డివిజన్ నుండి గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి వారితో పాటుగా 5గురు ఉద్యోగులు అవార్డులు అందుకున్నారు. **రామచంద్రపురం**: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా రామచంద్రపురం ఆర్డిఒ సుధాసాగర్, దంగేరు పశు వైద్యులు కెవి.రామరాజు, కె.గంగవరం మండలానికి చెందిన ఎన్.చిట్టి రాజు ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్ మహేష్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. **అమలాపురం:** అమలాపురం ఏరియా ఆసుపత్రిలో వైద్య రంగంలో విశిష్ట సేవలకు గాను డాక్టర్ కారెం రవితేజ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య రంగంలో రోగులకు తనదైన శైలిలో అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకోవటం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ కారెం రవితేజ అన్నారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు రవితేజను పూలమాలలతో అభినందించారు. **రాజోలు:** రాజోలు కు చెందిన ప్రముఖ సామాజికవేత్త ముదునూరి లతేంద్ర వర్మకు ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం లభించింది. ఈ మేరకు ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆయన సమాజానికి చేస్తున్న సేవలను అభినందిస్తూ గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్రమంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్ ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.శ్రీ ముదునూరి అక్కిరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ట్రస్ట్ కు పురస్కారం రావడంతో లతేంద్రవర్మ ను పలువురు అభినందించారు.

కార్టూ'నిజం'



సీజనల్ వ్యాధుల కట్టడికి వైద్య శిబిరాలు

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-ఆలమూరు

బియ్యంప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సంజీవ్

పల్లెల్లో చేసే ప్రతి స్వచ్ఛ కార్యక్రమం వెనుక పారిశుధ్య కార్మికుల శ్రమ ఉంటుందని, అందుకే వారిని స్వచ్ఛతకు మరోపేరుగా టిడిపి నియోజకవర్గ యువ నాయకులు బండారు సంజీవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని పతాకావిష్కరణ చేశారు. అనంతరం అమలాపురం టిడిపి రైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన 26 కిలోల బియ్యం ప్యాకెట్లను స్థానిక పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు రామానుజల శేషగిరిరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఒంటిపల్లి సతీష్ కుమార్, లాయర్ విద్య ప్రసన్న, ఈదల రాంబాబు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతృదేవోభవ -పితృదేవోభవ సందేశ పత్రం ఆవిష్కరణ

మామిడికుదురు: మంచి కోరే తల్లిదండ్రులను మరువ వద్దు అంటూ విద్యార్థులకు చక్కటి సందేశం తో స్కూలు యాజమాన్యం రూపొందించిన పితృదేవోభవ లామినేషన్ సందేశం పత్రాన్ని పెదపట్నంలంక హైస్కూల్లో గురువారం సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్, ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, స్కూలు యాజమాన్య కమిటీ ఛైర్మన్‌లు ముత్యాల బాబి, పినిశెట్టి బాబి ఆవిష్కరించారు ముందుగా హైస్కూల్ స్థల దాత వారసులు కొమ్ముల స్వామినాయుడు(తాతాజీ) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యాజమాన్య కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులు సీనియర్ సిటిజెన్లు విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ వందనాన్ని స్వీకరించారు నూతనముగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్లను, మాజీ ఛైర్మన్, టెన్త్ పరీక్షల్లో జిల్లాస్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థిని తండ్రిని శాలువాలు కప్పి సత్కరించారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.హరనాథ్, మాజీ సర్పంచులు కొమ్ముల తాతాజీ, మామిడిసెట్టి శివరామ ప్రసాద్, మాజీ ఎంపిటసి సభ్యులు కొమ్ముల రాము, జోగిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

పెదపట్నం హైస్కూలో పాల్గొన్న యాజమాన్య కమిటీ, స్థానిక ప్రజాపతినిధులు

నేరాలు ఘోరాలు

నిందుతుడుని చూపుతున్న పోలీసులు

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామం కొత్త కాలనీలో ఆగస్టు 13న భార్యపై అనుమానంతో దారుణంగా కత్తితో దాడి చేసి భార్యను హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుడు చాట్ల జాన్‌ను కోరుకొండ సిఐ అడపా నాగ మురళీ అరెస్టు చేసి, కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు.

స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో పోలీసులు

మద్యం అక్రమాలపై దాడి

ప్రజాశక్తి - గోకవరం

మద్యం విక్రయాలపై దాడి చేసి 32 మద్యం సీసాలపై స్వాధీనం చేసుకున్న సంఘటన మల్లవరం గురువారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు ఇవి.. మల్లవరం గ్రామానికి చెందిన సేవా అప్పారావు గ్రామ శివారున అక్రమంగా మద్యం అమ్ముతున్నడని అందిన సమాచారం మేరకు అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 32 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

చెరువులో గల్లంతై వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో గేదెలను కడిగేందుకు నల్లచెరువులోకి దిగిన వల్లభశెట్టి సూరిబాబు(43) గల్లంతై మృతి చెందాడు. గురువారం జరిగిన ఈ సంఘటనపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి..మల్లేపల్లి గ్రామానికి చెందిన సూరి బాబు గేదెలను కడిగేందుకు నల్లచెరువులోకి దిగాడు. అనంతరం గేదెలను బయటకు తరమే క్రమంలో ఒక్క సారిగా గల్లంతైయ్యాడు. సమాచారం తెలుసుకున్న స్థానికులు చెరువులో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు.

మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా మద్యాన్ని తరలిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ ఎన్.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి.. మండలంలోని వద్దిపర్రు సెంటర్‌లో ఒక వ్యక్తి వద్ద నుంచి రూ.3060 విలువ చేసే 20 మద్యం సీసాల స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

చేనేతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - పెద్దాపురం

చేనేత పరిశ్రమ పరిరక్షణకు, చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని జి.రాగంపేట టిడిపి అధ్యక్షులు జల్తాన్ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం జి.రాగంపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సిఎం చంద్రబాబు చేనేత కార్మికులకు పలు హామీలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేనేత పరిశ్రమకు మంచి రోజులు రానున్నాయని అన్నారు.

నియమ నిబంధనలు నిర్దేశించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఆగస్ట్ 15, జనవరి 26 తేదీల్లో జరిగే స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఇచ్చే ప్రశంసాపత్రాలకు నిబంధనలను నిర్దేశించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో ఇష్టారాజ్యంగా ప్రశంసతాపత్రాలు, అవార్డులు పంపిణీ జరుగుతుందని విమర్శంచారు. దీనిపై రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎంలతోపాటు, గవర్నర్‌కు లేఖను రాసినట్లు వివరించారు. నిర్దిష్ట నియమాలు, నిబంధనలు అమలులో లేకపోవడం వలన తరచుగా కలెక్టర్లు మారుతుండటంతో కింది స్థాయిలో తమని అడిగే వారు ఎవరన్నట్టుగా అధికారులు సేవా అవార్డులకు ఇష్టా రాజ్యంగా ఎంపిక చేస్తున్నారని అన్నారు. కలెక్టరేట్ నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీలు లేకపోవడంతో పదోన్నతులతో ఇక్కడే కొలువుదీరి కొందరు పెత్తనం సాగిస్తున్నారని ఆరోపించారు. వీరివల్ల ఆగస్ట్ 15, జనవరి 26 జాతీయ పండుగల్లో అర్హులకు అవార్డులకు దక్కడం లేదన్నారు. ఆగస్టు 15న నాకు, గణతంత్ర దినోత్సవం నాడు నీకు అన్నట్లుగా కలెక్టరేట్‌లో ఉత్తమ అధికారులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. పైరవీలతో అడగకుండానే కొంత మొత్తాలు అప్పజెప్పే ప్రక్రియతో ఉత్తమ సేవకులుగా అవార్డులను అందుకున్నట్లు పరిస్థితి నెలకుందన్నారు. కలెక్టర్ షాన్ మోహన్ ఈ అవార్డు ఎంపికలపై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన సేవలకు అవార్డులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

యానాం వార్తలు

బహుమతులు అందిస్తున్న కేంద్ర మంత్రి లక్ష్మీనారయణన్, ఎంఎల్ఎ గొల్లపల్లి

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన వేడుకల్లో పుదుచ్చేరి ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్‌పి రాజశేఖరన్ శాంతి కపోతాలను,త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. పోలీసులు, హోమ్ గార్డులు, ఆయా పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్లు కవాతు నిర్వహించాయి. అలాగే లయన్స్ క్లబ్ పిల్లరాయ యానాం, నవోదయ విద్యాలయా, నెహ్రూ యువ కేంద్ర,రీజెన్సీ పబ్లిక్ స్కూల్, శ్రీ వేద,డ్రీమ్స్ తదితర పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్న జనసేన కార్యకర్తలు

జనసేన కార్యకర్తల శ్రమదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నుంచి తామరాడ వరకు ఏటిపట్టు గ్రామాలకు వెళ్లే రహదారిలోని గుంతలను పూడ్చేందుకు జనసేన కార్యకర్తలు శ్రమదానం చేశారు. గురువారం గుడివాడ గ్రామానికి చెందిన జనసేన పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ రహదారిలో పెద్దపెద్ద గుంతల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యూత్ సభ్యుడు ముత్యం రామ్‌లక్ష్మణ్, సలాది నరేష్, కర్రి మణికంఠ, బాస్ గణేష్, పొలనాటి అనిల్, గుండా బత్తుల స్వామి పాల్గొన్నారు.

నేడు అన్న క్యాంటీన్ల ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

పేదల ఆకలి తీర్చేందుకుగాను కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఏర్పాటు చేసిన ఐదు అన్న క్యాంటీన్లను శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభించనున్నట్టు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని అన్నమ ఘాటీ సెంటర్, రమణయ్యపేట బోట్‌క్లబ్, సంత చెరువు, వివేకానంద పార్కు, డెయిరీ ఫారమ్ సెంటర్లలోని అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

శతాబ్ది పార్కును ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాండవుల మెట్టపై పునరుద్ధరించిన శతాబ్ది పార్కును గురువారం రాత్రి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, కూటమి నాయకులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, పొలమరశెట్టి సత్తిబాబు, విత్తనాల వెంకటరమణ పాల్గొన్నారు.

పార్కును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

వికె.రాయపురం ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా గొల్లపల్లి

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వికె రాయపురం పంచాయతీ ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావును డిపిఒ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ మోర్త పూర్ణిమ మృతి చెందారు. దీంతో గురువారం పంచాయతీ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా గొల్లపల్లి సర్వేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాజులూరు

ఈ నెల 17న మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.ఉదయభాస్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు . శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ 33/11 కెవి కుయ్యేరు సబ్ స్టేషన్ పరిధిలో దుగ్గుదురు, దుగ్గుదుర్రు పాటి, మెకలగరువు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబడవ గ్రామాలతోపాటు, ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలోగల దుగ్గుదుర్రు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, పల్లిపాలెం ఆక్వా, ఇండస్ట్రీయల్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. అలాగే 33/11 కెవి గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల శీల, మంజేరు, శీలలంక, ఒంటితాడి, శలపాక, తణుకువాడ, మొగలిపాలెం గ్రామాల పరిధిలోనూ విద్యుత్‌ను నిలిపివేస్తామని, కావున వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

సభలో మాట్లాడుతున్న తిరుమలశెట్టి నాగేశ్వరరావు, రాజా

సుందరయ్య కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్, వలసపాకల సుందరయ్య కాలనీలోని సిఐటియు కార్యాలయం వద్ద జాతీయ జెండాను మాజీ సైనికుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఎగర వేశారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి నాగేశ్వరరావు, రాజా మాట్లాడుతూ 200 సంవత్సరాలపాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారతదేశంలో వలస దేశంగా పాలించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన- పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ నాయకులు కృష్ణాజి, రామి రెడ్డి , అంగడి శ్రీను, ఎం.వెంకటరమణ, నీలయ్య, నిత్య, వర్షిని, ఏసు, సాయి సుందర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఆదిత్య ఫార్మసీ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా వైజాగ్ లోని ఎఎంటిజెడ్‌ను గురువారం సందర్శించారు. ఐబిఎస్‌సి యొక్క బృంద సభ్యులు విద్యార్థులకు స్వాగతం పలికారు. పరిశ్రమలోని అన్ని విభాగాల విధులను విద్యార్థులకు స్పష్టంగా ప్రదర్శించారు. ఇండియన్ బయోమెడికల్ స్కిల్ కన్సార్టియం ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ ద్వారా మెడికల్ డివైస్ సెక్టార్‌లో ఎగ్జిక్యూటివ్ స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి దాని ప్రాథమిక లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది. ఆదిత్య ఫార్మసీ కళాశాల యాజమాన్యం తరపున, ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్‌కుమార్, వైజాగ్‌లోని ఐబిఎస్‌సి, ఎఎంటిజెడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సంతల్లో సౌకర్యాల లేమి

ప్రజాశక్తి - కోటనందూరు

వారపు సంతల్లో సౌకర్యాలు లేక రైతులు, వర్తకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆదివారం అల్లిపూడిలోనూ, పాతకొట్టంలో శుక్రవారం, కోటనందూరులో గురువారం, భీమవరపు కోటలో బుధవారం వారపు సంతలు జరుగుతుంటాయి. ఇలా ప్రతీ పంచాయతీలోనూ ఒక వారం వారపు సంతలు జరగడం ఆనవాయితీగా వస్తుంది. ఆయా సంతలకు ఆయా గ్రామాల ప్రజలు వారానికోసారి వచ్చి వారికి అవసరమైన వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసుకుంటారు. ఈ సంతలకు వివిధ ప్రాంతాల నుంచి వర్తకులతోపాటు, చుట్టుపక్క గ్రామాలకు చెందిన రైతులు వారి వారి పొలాల్లో పండించిన కూరగాయాలను తెచ్చుకుని అమ్మకం చేస్తారు. రైతులు తెచ్చిన వాణిజ్య పంటలను వర్తకులు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేస్తారు. వారపు సంతలనేవి అనాధిగా వస్తున్నాయి. అయితే ఆయా వారపు సంతలు జరిగే ప్రాంతంలో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో వర్తకులు, రైతులు రోడ్ల పక్కనే బరకాలు వేసుకుని వాటిపై ఆయా సరుకులను వేసి విక్రయాలు చేస్తున్నారు. ఎండైనా..వానైనా ఇదే పరిస్థితుల్లో విక్రయాలు జరుగుతున్నాయి. వర్తకులు నేలపైన బరకము వేసుకుని అమ్మకాలు సాగిస్తూ ఉంటారు. స్థానిక ప్రజలు వారానికి సరిపడే కాయగూరలను ఇతర సంతలోనే కొనుగోలు ఉంటారు. దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి మార్కెట్ సౌకర్యాన్ని లేకపోవడం వల్ల రోడ్డు పక్కనే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నామని ఎండకు ఎండుపోతూ వర్షానికి తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వర్తకులు స్థానిక ప్రజలు తెలిపారు. రోడ్డు పక్కనే సంతను నిర్వహించడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, వర్షం వస్తే తమ వస్తువులన్నీ తడిసిపోయి నష్టం వాటిల్లుతుందని, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వర్తకులకు వసతులు లేవని, రైతులు కష్టపడి పండించిన పంటలను సంతలోకి తీసుకువస్తే అవి ఎక్కడ పెట్టాలో తెలియక సంతలో దళారీల నిర్ణయించిన ధరలకే రైతులు ఆ సరుకులను అమ్ముకోవలసిన పరిస్థితి దాపురించిందని రైతుల ఆవేదన చెందుతున్నారు. వారాంతపు సంతలో జరిగే గ్రామాల్లో స్థలాల కేటాయించి మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని వర్తకులు రైతులు కోరుతున్నారు.

మెయిన్ రోడ్డుకి ఇరువైపుల కూరగాయలు విక్రయాలు చేస్తున్న రైతులు, వ్యాపారులు

ద్రాక్షారామంలో పరిష్కారం కాని 'చెత్త' సమస్య

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామం క్షేత్రం గత 40 ఏళ్లుగా చెత్త సమస్య పరిష్కారం కాలేదు. ఇక్కడ పుణ్యక్షేత్రం వెనకాల గుట్టలుగా పెరిగిపోతున్న చెత్త చెదారంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులతో పాటు ద్రాక్షారమ్మ గ్రామస్తులకు ఇది తీవ్ర సమస్యగా పరిణ మించింది. ద్రాక్షారామ అన్ని వార్డుల నుండి రోగైన చెప్పను గుడి వెనక గుట్టలుగా పోయడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోంది. ఇక్కడ పందుల సంచారంతో పాటు ఈగలు, దోమలు దుర్వాసన వెదజల్లుతూ గ్రామస్తులకు అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతోందని పరిసర ప్రాంతాలవారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాష్ట్ర నలమూడి నుంచి వచ్చే యాత్రికులు ఇక్కడ దుర్గంధం తట్టుకోలేక ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముందు పవిత్రమైన దేవస్థానం వెనక అపరిశుభ్రతతో నిండిన చెత్తతో చూసేవారికి సైతం గగుర్పాటు కలిగిస్తుంది. ఇక్కడ చెత్తాచెదారం తొలగించాలని గ్రామస్తులు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గతంలో ఇక్కడ పని చేసిన జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా ద్రాక్షారామను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో ఇక్కడ సమస్య పరిష్కారం అవుతుందని అందరూ భావించారు. కలెక్టర్ బదిలీ అయ్యి వెళ్లిపోయారు గాని ద్రాక్షారమ లో చెత్త సమస్య మాత్రం పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చెత్త సమస్య పరిష్కరించాలని గతంలో పనిచేసిన మాజీ మంత్రి వేణుకు గ్రామస్తులు అనేకసార్లు పంచాయతీ సర్పంచి తో సహా విజ్ఞప్తి చేశారు ఏదైనా మూడు ఎకరాలు స్థలం చూసి చెత్తను అక్కడకు తరలించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు గాని అమలకు నోచుకోలేదు. ఈ చెత్త చెదారం లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి . దీనితో ఇక్కడ ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే వారికి సైతం ఇబ్బందికరంగా తయారయింది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి డంపింగ్ యార్డ్ వేరేచోటకు తరలించాలని, ద్రాక్షారామ గ్రామ పవిత్రతను కాపాడాలని, పరిసరాల శుభ్రతను కాపాడాలని స్థానికులు ప్రయాణికులు కోరుతున్నారు.

ద్రాక్షారామంలో పేరుకుపోతున్న చెత్తాచెదారం

నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్న దానానికి అయినవిల్లికి చెందిన అడ్డాల రామకష్ణ గణపతి రూ.లక్ష డ్డాల వరలక్ష్మి రూ.లక్ష మొత్తం రూ.2 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు గురువారం తెలిపారు తొలుత దాతలు స్వామి వారిని దర్శించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలకు ఛైర్మన్ గుత్తుల నాగబాబు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

దాతలకు విఘ్నేశ్వరుని చిత్రపటం అందిస్తున్న ఆలయ ఇఒ

దాత మల్లేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు ప్రిన్సిపల్ సీతారత్నం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాత కొప్పురావూరి మల్లేశ్వరరావు గత ఏడాది టెన్త్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల సాధించిన పోలేటి జోషిక, కలికోటి జయ, అజయాని, కంతేటి జ్యోతి, కనకాల దీపికలకు రూ.10వేల సహకారం అందించారు. కార్యక్రమంలో నాటి ధనరాజు, బొమిడి నాగేంద్ర వర్మ, రెల్లు సాయికుమార్, బొక్కా లక్ష్మీ నారాయణ, పేరాబత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

దాతను సత్కరిస్తున్న సాయిరామ్ స్కూల్ యాజమాన్యం

నాటికలో ఒక సన్నివేశం

ఆకట్టుకున్న అంబేద్కర్ నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి-రాజోలు

మండలంలోని శివకోటి గ్రామంలో బుధవారం రాత్రి ప్రదర్శించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాజోలు మండలం శివకోటి గ్రామంలో తెలగ కల్యాణ మండప ఆవరణలో అంబేద్కర్ జీవిత చరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరుతో ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యంలా నాటక ప్రదర్శన జరిగింది. పలు దశ్యాలకు ప్రేక్షకులు కన్నీటిపర్యంతం అయ్యారు. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శించారు. మనువాదం మరింతగా విజంభిస్తున్న నేటి తరుణంలో అంబేద్కర్ జీవితం, ఆయన చేసిన పోరాటాలు, ఆయన అందించిన రచనలు మనకు ఎంతో విలువైన సందేశాన్ని అందిస్తాయని వారు తెలిపారు. మనువాదాన్ని తుదముట్టించి శ్రామిక జీవుల హక్కుల నిలబెట్టే సమసమాజం కోసం పౌరులందరూ కషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రదర్శించబడిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి అంబేద్కర్ జీవన పోరాటాలను వివరించే సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది.ఇప్పటి వరకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికను సుమారు 675 ప్రదర్శనలు ఇచ్చిందన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జగ్గరాజు, ప్రోగ్రాం మేనేజర్ సజీవన్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I known as **SHAIK HABEEBULLA** in public, the same name is mentioned in my Aadhar card and bank account etc. But wrongly mentioned my name in PASSPORT as **SHAIK ABEEBULLA SHOW** instead of **SHAIK HABEEBULLA.** So both names are belongs to me. Therefore concern authorities asked notary affidavit. Hence I submit notarized affidavit. I declared that my name is **SHAIK HABEEBULLA.** So I kindly request concern authorities change my name in PASSPORT as **SHAIK HABEEBULLA** instead of **SHAIK ABEEBULLA SHOW.**

CHANGE OF NAME

I, **NAGUMANTRI VENKATA KAMARAJA,** S/o. Narasinga Rao, resident of 14-35, Flat No. 37, Meenakshi Enclave, Morampudi, Rajamahendravaram, E.G.District, A.P., India, changed my name as **NAGUMANTRI VENKATA KAMARAJA** (New Name) from **NAGAMANTRI VYANKATKAMRAJA** (Old Name). Here after my name is **NAGUMANTRI VENKATA KAMARAJA** for all practical purposes.

CHANGE OF NAME

I, **NAGUMANTRI SADHANA,** W/o. Venkata Kamaraja, resident of 14-35, Flat No. 37, Meenakshi Enclave, Morampudi, Rajamahendravaram, E.G.District, A.P., India, changed my name as **NAGUMANTRI SADHANA** (New Name) from **NAGAMANTRY SADHANA** (Old Name). Here after my name is **NAGUMANTRI SADHANA** for all practical purposes.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, అజ్జరం గ్రామ పరిధిలో గల భూమికి చెందిన శ్రీమతి వత్సవాయి సత్యవతి, W/o. late కేశవకుమార్ వెంకటపతిరాజు చెందిన **ఒరిజినల్ దస్తావేజు నెం: 794/1972 ఆర్.ఎస్. నెం. 158** తీసుకుని అజ్జరం గ్రామం నుండి పెరవలి సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: **కోలా వెంకటేశ్వరరావు**
ప్లాట్ నెం: A9, సాయి మధు ఆర్కెడ్, టెలికం నగర్, సత్రంపాడు, Near విద్యావికాస్ స్కూల్, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం: 9618292999

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 17/2024

Between:
Nargana Gangadhara Ravi Teja, S/o. Venkata Reddy, aged years, D.No. 1-262, Kothapeta, Industrial Estate, Bommuru, Rajahmundry Rural, E.G.District., ***...Petitioner***

AND

1. Baki Tarun Kumar Reddy, S/o. Malleswara Reddy, aged 36 years, Water Tank Street, Muralikonda, Bommuru, Rajahmundry Rural mandal, E.G.Dist.,
2. Balivada Vijay Varthan, M/o. Kamalaveni, aged 26 years, Namavaram Road, Morampudi, Rajahmundry, E.G.Dist.,
3. Todeti Rahul, S/o. Raju, aged 25 years, Pathapeta, Bommuru, Rajahmundry Rural Mandal, E.G.Dist.,
4. Gummadi Ganga Raju, S/o Not known, aged 36 years, Namavaram Road, Old Bommuru, Rajahmundry, E.G.Dist.,
5. Kondrapu Rambabu, S/o. Ramulu, D.no. 2-179, aged 31 years, D.No. 2-179, Velampeta, Ramalayam Street, Seethanagaram Mandal, Rajahmundry, E.G.Dist.,
6. Rayapati Sivayya, S/o. Srinu, aged 23 years, Rajavole Road, Sampatnagaram, Rajahmundry, E.G.Dist.,
7. Kovela Durga, W/o. Durga Prasad, aged 39 years, Kothapeta, Bommuru, Rajahmundry Rural Mandal, E.G.Dist.,
8. Kondeti Mangalakshmi, W/o. Srinivasulu, aged 48 years, D.No. 21-1-3, 5th Cross Street, Sambasivaraopeta, Tummalova, Rajahmundry Rural Mandal, E.G.Dist.,
9. Kakula Venkata Subrahmanyam, S/o. Soma Raju, aged 50 years, D.No. 2-73, Main Road, Opp. Chinta Chettu, S.Muppavaram, Chagallu Mandal, E.G.Dist.,
10. Ane Nageswara Rao, S/o. Burayya, aged 49 years, D.No. 12-161/1, Near Indian Bank, Gopalapuram Village, Ravulapalem Mandal, Dr. B.R.A.K.District.

...Respondents

పై గ్రంధములో పిటిషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-08-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

వాయిదా: 28-08-2024

వి.శ్రీనివాసరావు
పి.వేణుగోపాల్
రాజమండ్రి 15-8-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 1002/2023
I.A. 1003/2023
O.S. 149/2022

Between:
శ్రీమతి దిర్శిమిల్లి శ్రీధనలక్ష్మి **-పిటీషనరు/వాది**
AND
మానేపల్లి వెంకట సత్య రామచంద్రరావు (died) వగయిరా **-రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్**

To:
రెస్పాండెంట్-4: మానేపల్లి లీలాకృష్ణ, S/o. లేటు వెంకట సత్య రామచంద్రరావు, పెద్దేవం, తాళ్ళపూడి మండలం, తూ||గో||జిల్లా.

యీ నెంబరు దావాలో I.A. 1002/2023 మరియు I.A. 1003/2023 పిటీషనులలో మీరు నోటీసులు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా Avoid చేయుచున్నందున మీరు **ది. 18-9-2024వ తేదీన ఉదయం 10.30 ని||లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది వారితో గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

గర్రే శ్రీనివాసరావు
పిటీషనరు తరపు న్యాయవాది
కొవ్వూరు, తూ||గో||జిల్లా
కొవ్వూరు
15-8-2024 సెల్: 9912211555

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT & SESSIONS JUDGE :: KAKINADA
G.O.P. No. 40 / 2024

(In the matter of minor children **Barakati Rajasree**, aged 16 years, D/o. late Barakati Apparao and **Barakati Satvika**, aged 14 years, D/o. late Barakati Aparao, residents of D.No.3-96/A, Harijanapeta, Samalkot Mandal, Kakinada District)

Between:
Smt. Barakati Venkata Lakshmi
W/o. (late) Barakati Aparao, aged 45 yrs., residents of D.No.3-96/A, Harijanapeta, Samalkot Mandal, Kakinada District ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తెలు అయిన **Barakati Rajasree & Barakati Satvika** మైనర్లు అయినందున పిటిషనర్ Barakati Venkata Lakshmi గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్లు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని మైనర్లకు ఒక్కొక్కరికి 1/5వ వంతు వాటా అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**27-08-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని||లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.

SCHEDULE: Previously East Godavari District, Presently Kakinada District, Tallarevu Sub-Registrar Office, Kajuluru Mandal, Salapaka Village Panchayat area, Salapaka Village.

Item No.1: Zeroyati Wet Land in S.No.12.3 to an extent Ac. 0.39 cents and in S.No.12.5 to an extent of Ac.0.11 cents in total extent of Ac. 0.50 cents land within the following boundaries: **East:** Punta, **West:** Land of Dadala Ananda Rao, **North:** Land of Potlakayala Suribabu, **South:** Land of Pothuraju Narayana Murthy.

Item No.2: S.No.271.8 full extent of Ac. 1.97 cents in which southern side Ac.0.40 cents or 0.162 Hectors land within the following boundaries: **East:** Punta Kaluva, **West:** Land of Dadala Ananda Rao, **North:** Land of Sathi Krishna Reddy, **South:** Land of Sathi Krishna Reddy.

These two items total an extent of Ac.0.90 cents land with all easement rights etc.

P.SHEKHAR, Advocate
D.No.4-183/A, Pallipalem, Kajuluru Mandal, Kakinada Dist., A.P., Cell: 9394773859

మహారాజ శ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
O.S. No. 138 / 2022

Between:
Gokavarapu Krishna Murthy ....వాది
And
Nadimpalli Lakshmi Devi ....ప్రతివాది

To
Nadimpalli Lakshmi Devi
W/o Nagendra Kumar Raju
C/o Datla Venkata Raju,
Beside Vysya Kalyana Mandapam
Nr.High School, Muramalla village
I.Polavaram Mandal, MMD.Jr.C.J

ఈ పై నెంబర్ దావాను వాది మీ పై మీరు చెల్లించవలసిన ప్రామిసరీ నోటు బాకీ అసలీ పాయిదాలు వసూలు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసియున్నారు. దావాతో పాటు **I.A. No 489 / 2022** అను పిటీషన్ ను మీ ఆస్తిని జప్తు చేయించమని మున్నగు పరిహారములు కోరుచూ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు దావా లోను, **I.A. No 489 / 2022** లోను మీకు సమన్లు నిమిత్తం, నోటీసులు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **22-08-2024** వ తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను, అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మాణింపబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
ముమ్మిడివరం. అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.10-08-2024 9440041751, 9440528135